# కర్మయోగము - 2

**అమృతవేళ -**

- అమృతవేళ లేవగానే ఈ విధమైన శ్రేష్ఠ ఆలోచనలను రచించండి - భగవంతుడు ఇలా నన్ను కలుస్తారని, భగవంతుడు తల్లి తండ్రిగా అయ్యి నాకు పాలన ఇస్తారని, శిక్షకుడిలా అయ్యి చదివిస్తారని, సద్గురువుగా అయ్యి వరదానాలతో నా ఒడిని నింపుతారని నేను అస్సలు అనుకోలేదు... ఓహో! నేనెంత భాగ్యశాలిని...
- లేవగానే ఇలా చూడండి, భగవంతుడు నా ఎదురుగా నిల్చుని నాకు వరదానాలు ఇస్తున్నారు... తమ సమస్త శక్తులతో నన్ను నిండుగా చేస్తున్నారు...
- 5 స్వరూపాల డ్రిల్‌ను అభ్యాసం చెయ్యండి.

**ఉ. 5.00 నుండి 8.00 గం.ల వరకు**

**స్వమానము -** నేను బాబా సమానంగా ఉన్నాను.

**యోగాభ్యాసము -** విశ్వ గ్లోబ్‌పై కమల పుష్పంలో కూర్చుని, బాబా నుండి కిరణాలు తీసుకుని, బాబా సమాన స్థితిలో స్థితి అయ్యి, పూర్తి ప్రపంచానికి సకాశ్‌ను ఇవ్వాలి.

**8.00 నుండి 1.00 గం.వరకు**

**స్మృతి -** అ. కర్మక్షేత్రంలో బాబా నాతో భిన్న భిన్న సంబంధాలతో తోడుగా ఉన్నారు... ఒకసారి స్నేహితుడై నా కార్యంలో సహాయం చేస్తే మరోసారి సద్గురువు అయ్యి తమ వరదానీ హస్తాన్ని నా శిరస్సుపై పెడ్తున్నారు... వారి చేతుల నుండి రంగురంగుల కిరణాలు వెలువడి నాలోకి చేరుకుంటున్నాయి...

ఆ. నేను ఆత్మను చేసేవాడిని చేయించేవాడిని... నేను యజమానిగా అయ్యి ఈ కర్మేంద్రియాలతో కర్మను చేయిస్తున్నాను...

**1.00 నుండి 4.00 గం.ల వరకు**

**స్మృతి -** నేను విష్ణు సమానంగా క్షీర సాగరంలో శేష శయ్యపై విశ్రమిస్తున్నాను... గీతా జ్ఞానాన్ని స్మరిస్తూ ఆనందంగా ఉన్నాను... ప్రాపంచిక విషయాల ప్రభావం లేకుండా అచల-నిశ్చలం స్థితిలో స్థితి అయి ఉన్నాను...

**సా. 4.00 నుండి 8.00 గం.ల వరకు**

**స్వమానము -** నేను ఫరిశ్తాను.

**యోగాభ్యాసము-** తమ ఫరిశ్తా స్వరూపం ద్వారా వేర్వేరు స్థానాలకు వెళ్ళి సకాశ్‌ను ఇవ్వాలి... ఒకసారి పంచ మహాద్వీపాల ఆత్మలకు, మరోసారి పంచ తత్వాలకు...

**8.00 నుండి రాత్రి పడుకునే వరకు -**

అ. ఖుదా నా స్నేహితుడు... ఈ నషాతో వారితో ఆత్మిక సంభాషణ చేయాలి...

ఆ. నిద్రించే సమయంలో, ఒత్తిడి లేక ఇతర కారణాల వలన నిద్ర పట్టనటువంటి సమస్త ఆత్మలకు సకాశ్‌ను ఇవ్వాలి... మన నుండి సకాశ్‌నుపొంది వారు ప్రశాంతంగా నిద్రిస్తున్నారు...